నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల వనపర్తి

మంగళవారం 3 అక్టోబర్ 2023 TUESDAY, OCTOBER 3, 2023 | JOGULAMBA GADWAL WANAPARTHY | పేజీలు PAGES : 12


- కొనసాగుతున్న పీఆర్ఎల్ఐ పంపింగ్
- డెలివరీ సిస్టర్న్ నుంచి కృష్ణమ్మ ఉరుకులు
- రిజర్వాయర్‌లోకి చేరుతున్న జలాలు
- బండ్ పటిష్టత కోసం 2 టీఎంసీలు నింపనున్నట్లు అధికారుల వెల్లడి

IV



# అంజనగిరి @ 1.5 టీఎంసీలు



లేజర్ షో వెలుగుల్లో పాలమూరు సస్పెన్షన్ బ్రిడ్జి

పాలమూరులో డ్రోన్ షో అదిరింది. మినీ ట్యాంక్‌బండ్ వద్ద సస్పెన్షన్ బ్రిడ్జి ప్రారంభం సందర్భంగా నిర్వహించిన లేజర్ లైటింగ్ షో కనువిందు చేసింది. స్థానికులు పెద్ద ఎత్తున తరలిరావడంతో చెరువు గట్టు కిక్కిరిసిపోయింది. ప్రజల కోలాహలం.. యువత కేరింతల మధ్య వేడుక ఆద్యంతం అట్టహాసంగా సాగింది. డ్రోన్‌షోలో భాగంగా మహాత్మా గాంధీ, రాట్నం, సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, అమరవీరుల స్తూపం.. వంటి చిత్రాలు ఆకట్టుకున్నాయి. తీగల వంతెనను ఎంపీ సంతోశ్‌తో కలిసి పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. వంతెనపై నుంచి అందాలను తిలకించి బోటులో పెద్ద చెరువులో విహరించారు. గతంలో దుర్గంధభరితంగా ఉన్న ప్రాంతం నేడు మినీ శిల్పారామం.. ఐలాండ్.. సస్పెన్షన్ బ్రిడ్జితో పర్యాటక కేంద్రంగా మారడంతో సందర్శకుల తాకిడి మొదలైంది.

*- మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 2*

# డ్రోన్ అదిరెన్

- మినీ ట్యాంక్‌బండ్‌పై సంబురంగా..
- అబ్బురపర్చిన లేజర్ లైటింగ్‌షో
- తిలకించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ జోగినపల్లి సంతోశ్
- లాహిరి.. లాహిరి.. అంటూ బోటులో విహారం
- భారీగా తరలివచ్చిన ప్రజలు
- కేరింతలో యూత్ ఎంజాయ్

*పాలమూరులో సస్పెన్షన్ బ్రిడ్జి ప్రారంభం*

సెంటర్ స్ప్రెడ్‌లో..

- సీఎం కేసీఆర్ పాలనలో అద్భుత ప్రగతి
- పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- కేసీఆర్ ఎకో అర్బన్ పార్కును ప్లాస్టిక్ ఫ్రీగా తీర్చిదిద్దుతా.. : ఎంపీ సంతోష్‌కుమార్
- పాలమూరులో బర్డ్స్ ఎన్‌క్లోజర్‌కు భూమిపూజ

వివరాలు 4లో..

# పెరిగిన పచ్చదనం



పాలమూరు కేసీఆర్ ఎకో అర్బన్ పార్కులో జంగల్ సఫారీని ప్రారంభించిన అనంతరం వాహనంలో పర్యటిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ సంతోష్‌కుమార్

- పాఠశాలల్లో సకల సదుపాయాలు
- రేవల్లి కేజీబీవీ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నది..
- సామూహిక వ్యవసాయం వైపు అడుగులు వేయాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి జిల్లాలో అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన

8

# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

సమైక్య పాలనలో కునారిల్లిని కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక స్థిరత్వం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గొల్లకురుమలను ఆదుకునేందుకు 75 శాతం సబ్సిడీపై గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్నది. ఇప్పటికే మొదటి విడుత పంపిణీ విజయవంతం కాగా.. గొల్ల కురుమల కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం వచ్చింది. దీంతో మళ్లీ పంపిణీకి సీఎం కేసీఆర్ నిర్ణయించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటికే రెండో విడుత పంపిణీ ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా 8,833 యూనిట్ల అందజేతకు పశుసంవర్ధక శాఖ అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. దీంతో కాపరుల మోములో చిరుదరహాసం నెలకొన్నది. *- గద్వాల, అక్టోబర్ 2*

సెంటర్ స్ప్రెడ్‌లో..

# గొల్లకురుమలకు జవజీవాలు

- కాపరుల మోములో దరహాసం



- సబ్సిడీపై గొర్రెల యూనిట్లు పంపిణీ
- రెండో విడుత పంపిణీ ప్రారంభం
- జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా 8,833 యూనిట్ల అందజేతకు కసరత్తు
- ఇప్పటికే మొదటి విడుత విజయవంతం
- సర్కారు చేయూతతో ఆర్థిక స్థిరత్వం